# Talking about Weddings..

**పెళ్లి గురించి మాట్లాడేటప్పుడు ఏ కాలం గురించి మాట్లాడుతున్నామనే దాన్ని బట్టి వాక్యాలను వాడాలి.**

- పెళ్లికి హాజరవడం గురించి...

Do you attend weddings?

మీరు వివాహాలకు హాజరవుతారా?

Don't you attend weddings?

మీరు వివాహాలకు హాజరు కారా?

When/With whom/How often/Why do you attend weddings?

మీరు ఎప్పుడు/ ఎవరితో/ ఎంత తరుచుగా/ ఎందుకు పెళ్లికి హాజరవుతారు?

- వర్తమాన కాలంలో హాజరవుతుండడం గురించి ...

Are you attending a wedding now?

మీరు ఇప్పుడు ఒక పెళ్లికి హాజరవుతున్నారా?

Aren't you attending a wedding now?

మీరు ఇప్పుడు ఒక పెళ్లికి హాజరవడం లేదా?

When/With whom/How often/Why are you attending weddings?

మీరు ఎప్పుడు/ ఎవరితో/ ఎంత తరచుగా/ ఎందుకు హాజరవుతున్నారు?

- గతంలో ఒక సమయంలో ఒక పెళ్లికి హాజరవుతుండటం గురించి...

Were you attending a wedding at that time?

మీరు అప్పుడు ఒక పెళ్లికి హాజరవుతూ ఉన్నారా?

Weren't you attending a wedding at that time?

మీరు అప్పుడు ఒక పెళ్లికి హాజరు కాకుండా ఉన్నారా?

When/With whom/How often/Why were you attending weddings at that time?

మీరు ఎప్పుడు/ ఎవరితో/ ఎంత తరుచుగా/ ఎందుకు పెళ్లికి హాజరయ్యారు?

- అసలు ఎప్పుడైనా పెళ్లికి హాజరయ్యామా అనేదాని గురించి...

Have you ever attended any wedding?

మీరు ఎప్పుడైనా ఏ పెళ్లికైనా హాజరయ్యారా?

Haven't you ever attended any wedding?

మీరు ఎప్పుడూ ఏ పెళ్లికి హాజరవ్వలేదా?

What type of weddings/With whom/How often/Why have you attended weddings?

మీరు ఎలాంటి పెళ్లికి/ ఎవరితో/ ఎంత తరుచుగా/ ఎందుకు పెళ్లికి హాజరయ్యారు?

- గతంలో ఒక పెళ్లికి హాజరవడం అనేదాని గురించి...

Did you attend a wedding yesterday?

మీరు నిన్న ఒక పెళ్లికి హాజరయ్యారా?

Didn't you attend a wedding yesterday?

మీరు నిన్న ఒక పెళ్లికి హాజరవలేదా?

When/With whom/How often/Why did you attend weddings?

మీరు ఎప్పుడు/ ఎవరితో/ ఎంత తరుచుగా/ ఎందుకు వివాహాలకు హాజరయ్యారు?

- భవిష్యత్తులో ఒక పెళ్లికి హాజరవుతున్నాము అనే దాని గురించి...

Are you planning to attend a wedding tomorrow?

మీరు రేపు ఒక పెళ్లికి హాజరవ్వాలనుకుంటున్నారా?

Aren't you planning to attend a wedding tomorrow?

మీరు రేపు ఒక పెళ్లికి హాజరవ్వాలనుకోవట్లేదా?

When/With whom/How often/Why are you planning to attend weddings?

మీరు ఎప్పుడు/ ఎవరితో/ ఎంత తరుచుగా/ ఎందుకు వివాహాలకు హాజరవ్వాలని అనుకుంటున్నారు?

- భవిష్యత్తులో ఒక పెళ్లికి హాజరవుతామనే దాని గురించి...

Will you attend a wedding tomorrow?

మీరు రేపు ఒక పెళ్లికి హాజరవుతారా?

Won't you attend a wedding tomorrow?

మీరు రేపు ఒక పెళ్లికి హాజరవరా?

When/With whom/How often/Why will attend weddings?

మీరు ఎప్పుడు/ ఎవరితో/ ఎంత తరుచుగా/ ఎందుకు వివాహాలకు హాజరవుతారు?

## Use the correct expression

- పెళ్లి గురించి మాట్లాడేటప్పుడు...

1. I attended that wedding.

   నేను ఆ పెళ్లికి వెళ్లాను.

   I was able to attend that wedding.

   నేను ఆ పెళ్లికి హాజరవ్వగలిగాను.

2. I may attend that wedding.

   నేను ఆ పెళ్లికి బహుశా వెళతాను.

   I may be able to attend that wedding.

నేను ఆ పెళ్లికి హాజరవుతానేమో.

3. I have to attend that wedding.

నేను ఆ పెళ్లికి వెళ్లాలి.

I had to attend that wedding.

నేను ఆ పెళ్లికి హాజరవ్వాల్సి వచ్చింది.

4. I will attend that wedding.

నేను ఆ పెళ్లికి హాజరవుతాను.

I will be able to attend that wedding.

నేను ఆ పెళ్లికి హాజరవ్వగలుగుతాను.

5. I didn't attend that wedding.

నేను ఆ పెళ్లికి హాజరవ్వలేదు.

I couldn't attend that wedding.

నేను ఆ పెళ్లికి హాజరవ్వ లేకపోయాను.

## Use the right word

- పెళ్లి అని చెప్పడానికి వాడే పదాలు...

1. **Marriage:** పెళ్లి

**Marriage:** the ceremony in which two people become husband and wife.
Eg: Her marriage was very successful.
She had an arranged marriage.

ఆమె పెద్దలు కుదిర్చిన వివాహం చేసుకుంది.

2. **Wedding:** వివాహం

**Wedding:** a marriage ceremony, and the meal of party that usually follows it.
Eg: She invited me for her wedding.

ఆమె నన్ను తన పెళ్లికి పిలిచింది.

3. **Union:** పెళ్లి లేదా కలయిక

**Union:** a marriage.
Eg: Elders blessed their union.

పెద్దలు వారి వివాహాన్ని (ఒకటి కావడాన్ని) ఆశీర్వదించారు.

4. **Intermarriage:** దేశాంతర / మతాంతర వివాహం

**Intermarriage:** to marry somebody of a different race or from a different country or a different religious group.
Eg: She had an intermarriage.

ఆమె కులాంతర వివాహం చేసుకుంది.

- దాంపత్యం అని చెప్పడానికి...

1. **Matrimony:** దాంపత్యం
   **Matrimony:** marriage: the state of being married.
2. **Wedlock:** వివాహ బంధం
   **Wedlock:** the state of being married.
3. **Married state:** పెళ్లి అయి ఉండటం
   **Married state:** having a husband or wife.

- పెళ్లి చేసుకోవడం అని చెప్పడానికి...

1. **Marry:** పెళ్లి చేసుకోవడం
   **Marry:** to become husband and wife
   Eg: She married an actor.
   ఆమె ఒక నటుడిని పెళ్లి చేసుకుంది.

2. **Wed:** వివాహం చేసుకోవడం
   **Wed:** to become husband and wife
   Eg: Shilpa and Shiva are planning to wed next year.
   శిల్ప, శివలు వచ్చే సంవత్సరం పెళ్లి చేసుకోవాలని అనుకుం టున్నారు.

- నిశ్చితార్థం అని చెప్పడానికి...

1. **Engagement:** నిశ్చితార్థం
   **Engagement:** an agreement to marry somebody; the period during which two people are engaged.
   Eg: I attended their engagement function.
   నేను వాళ్ల నిశ్చితార్థానికి హాజరయ్యాను.

2. **Betrothal:** నిశ్చితార్థం/ కరారు చేసుకోవడం
   **Betrothal:** an agreement to marry somebody.
   Eg: I attended their betrothal.
   నేను వాళ్ల నిశ్చితార్థానికి వెళ్లాను.

- పెళ్లికాక ముందు వధూ వరులను...

**Fiancé:** కాబోయే భర్త

**Fiancée:** కాబోయే భార్య

**Would be:** కాబోయే భర్త లేదా భార్య



SAKSHI

- పెళ్లిరోజున వధూవరులను...

**Bride:** పెళ్లి కూతురు

**Bridegroom:** పెళ్లి కొడుకు

- వధూవరులకు తోడు ఉండే వాళ్లను...

**Best man:** తోడు పెళ్లి కొడుకు

**Matron of honor:** తోడు పెళ్లి కూతురు

**Usher:** పెళ్లిలో కొన్ని ముఖ్యమైన బాధ్యతలు తీసుకున్న పెళ్లికొడుకు స్నేహితుడు

**Bridesmaid:** పెళ్లి కూతురుకి పెళ్లికి ముందు లేదా పెళ్లి అప్పుడు సాయం చేసే అమ్మాయి

- పెళ్లి అయ్యాక భార్యభర్తలను...

**Spouse:** భార్య

**Life mate:** జీవిత సహచరిణి

**Partner:** జీవిత భాగస్వామి

**Better half:** అర్థాంగి

- జంట అని చెప్పడానికి...

**Newly weds:** కొత్తగా పెళ్లైనవారు

**Couple:** భార్య భర్తలు

**Pair:** ఇద్దరు, వధూవరులు

- సహజీవనం గురించి..

**Monogamy:** ఒకే భార్య లేదా భర్త కలిగి ఉండటం

**Bigamy:** ఇద్దరు భార్యలు లేదా భర్తలు కలిగి ఉండటం

**Polygamy:** బహు భార్యత్వం

- పెళ్లికి సంబంధించిన అని చెప్పడానికి...

1. **Matrimonial:** పెళ్లికి సంబంధించిన

**Matrimonial:** connected with marriage
Eg: She could not cope up with the matrimonial problems.
ఆమె దాంపత్య సమస్యలను భరించలేక పోయింది.

SAKSHI

2. **Marital:** పెళ్లికి సంబంధించిన

**Marital:** connected with marriage

Eg: I am well aware of the marital difficulties.

పెళ్లికి సంబంధించిన బాధల గురించి నాకు చాలా బాగా తెలుసు.

3. **Bridal:** పెళ్లికి, పెళ్లి కూతురికి సంబంధించిన

**Bridal:** connected with a bride or a wedding

Eg: They bought the bridal gown from abroad.

వాళ్లు పెళ్లి కూతురి దుస్తులు విదేశాల నుంచి తెప్పించారు (కొనుగోలు చేశారు)

## Know your errors

- He married in 1987. **(wrong)**
  He got married in 1987. **(correct)**
- I attended to a wedding yesterday. **(wrong)**
  I attended a wedding yesterday. **(correct)**
- I will be attend a wedding tomorrow. **(wrong)**
  I will attend a wedding tomorrow.**(correct)**
- We were attended a wedding last week. **(wrong)**
  We attended a wedding last week.**(correct)**
- He was married her in 1984. **(wrong)**
  He married her in 1984. **(correct)**

*-English Academy*

SAKSHI